పత్రికాప్రకటన కాకినాడ, ఏప్రిల్ 17, 2018.

## 2018-19 వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక ఖరారు.
## ఖరీఫ్‌లో 2.27 లక్షల హెక్టార్‌లు, రబీలో 1.60 లక్షల హెక్టార్‌లు, రబీలో 1.60 లక్షల హెక్టార్‌లలో వరి పంట.
## జూన్ మొదటి వారంలో కాలువలకు నీరు విడుదల.

జిల్లాలో 2018-19 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఖరీఫ్‌లో 2.27లక్షల హెక్టార్‌లలో వరి పంట వేయడానికి ,రబీలో 1.60 లక్షల హెక్టార్‌లలో వరి పండించడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. మంగళవారంనాడు జిల్లాలో వ్యవసాయ శాఖ పనుల ప్రగతిని కలక్టర్ సమీక్ష చేస్తూ ఖరీఫ్ సీజన్‌ను మొదటి వారంలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని,జూన్ నెలలో 50వేల హెక్టార్‌లలో వరి నాట్లు వేయాలన్నారు. వేసవి అనంతరం కాలువలో నీటిని జూన్ మొదటి వారంలోనే విడుదల చేయడం జరుగుతుందని కలక్టర్ సూచించారు. జిల్లాలో ప్రస్తుతం రైతులు పెర్ క్యాపిటా రుణంగా 24000 రూపాయలు అందుతుందని, దానిని 35000రూపాయలు వచ్చేలా చేయాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం ప్రతిపాదించిన 2 లక్షల 32 వేల సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీని మే నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మైక్రో న్యూట్రియంట్స్ పంపిణీని జూన్, జూలై నెలలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలుకు లబ్దిదారులఎంపిక కూడా మే నెలాఖరు నాటికి పూర్తి కావాలన్నారు. వీటిలో 7 శాతం జిల్లాలోని ఐటిడిఏ పరిధిలోని గిరిజనులకు అందజేయాలని కలక్టర్ సూచించారు.

ఉద్యానవన శాఖ ప్రగతిని సమీక్ష చేస్తూ జిల్లాలో అన్ని ఉద్యాన విస్తరణ పథకాలు మే నెలాఖరు నాటికి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. మామిడి, జీడి మామిడి కాపు పూర్తయిన తరువాత జూలై నెలలో కొమ్మలు కత్తిరింపు పని పూర్తి చేయాలన్నారు. హరిత గృహాలు, యాంత్రీకరణ పరికరాలు పంపిణీకి లబ్దిదారులను జూన్ నెలలోగా ఎంపిక చేయాలని కలక్టర్ ఆదేశించారు. సూక్ష్మ నీటి పారుదల క్రింద డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు గిరిజన ప్రాంతాల పరిధిలో మే నెలాఖరుకు, జిల్లాలో మెట్ట మరియు కోనసీమ రైతులకు జూలై నెలాఖరుకు బిఒక్యూ మరియు పరిపాలనా మంజూరు ఇవ్వాలని ఆయన సూచించారు. ఐపిఎం, ఐఎన్ఎం ప్రదర్శన క్షేత్రాలు తదితర అన్ని పథకాలు సీజన్ ప్రకారం పూర్తి చేయాలని కలక్టర్‌కార్తికేయ మిశ్రా ఆదేశించారు.

మత్స్య శాఖ 2018-19 ప్రగతి పై కలక్టర్ సమీక్షచేస్తూ ఏజెన్సీలోని సూరంపాలెం, ముసురుమల్లి, భూపతిపాలెం రిజర్వాయర్ల వద్ద చేప పిల్లలను పెంచే నర్సరీలను ఉపాధి హామీ ద్వారా అభివృద్ధి చేయాలని కలక్టర్ ఐటిడిఏ పిఒకు సూచించారు. ఈ సంవత్సరం గిరిజను సబ్ ప్లాన్‌లో మంజూరైన 1.47 కోట్ల రూపాయలు ఐటిడిఏపిఒల ద్వారా ఏజెన్సీ మండలాల్లో లబ్దిదారులకు ఉపకరణాలు అందించాలన్నారు. మత్స్య శాఖ ద్వారా అమలు చేస్తున్న అన్ని పథకాలను మే 15 లోపు లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి కలక్టరు ఆమోదం తీసుకోవాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. మొత్తం లక్ష్యాలను ఈ సంవత్సరం డిశంబర్ లోపల పూర్తి చేయాలని ఆయన తెలిపారు. చేపల వేట నిషేధం సమయంలో మత్స్యకారులకు ఇచ్చే పరిహారం జూన్ నెలలో చెల్లించాలని మత్స్యశాఖ జేడిని కలక్టర్ ఆదేశించారు.

మార్కెటింగ్ శాఖ ప్రగతిని కలక్టర్ సమీక్షిస్తూ రైతులను గుర్తించి 2 కోట్ల రూపాయలలోపు రుణాల మంజూరు కు చర్యలు చేపట్టాలని కలక్టరు సంబంధిత ఏడిని ఆదేశించారు. పశువులకు ఉచిత ఆరోగ్య క్యాంపు వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా నిర్వహించాలన్నారు. అనపర్తి , అంగరలలో రైతు బజార్లు ఏర్పాటుకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కలక్టర్ సూచించారు. పట్టు పరిశ్రమ ప్రగతి పై కలక్టర్ సమీక్షిస్తూ మల్బరి మొక్కల నాట్లు జూన్‌లో ప్రారంభించాలని కలక్టరు ఆదేశించారు. ఏజెన్సీ గంగవరం, రాజవొమ్మంగి, రంపచోడవరంలలో రైతులకు మల్బరీ తోటల పెంపకం పై అవగాహన కల్పించి నాటించాలన్నారు. పట్టుగూళ్ళ పెంపకానికి తగు చర్యలు చేపట్టాలన్నారు. రా సిల్క్ ఉత్పత్తి, షెడ్ల నిర్మాణం, రేరింగ్ ఎక్విప్‌మెంట్ లక్ష్యాలను సాధించాలన్నారు.

జిల్లాలో ఓడిఎఫ్ ప్లస్ సమీక్షలో భాగంగా తూర్పు గోదావరి జిల్లాను బహిరంగ మల వసర్జన రహిత జిల్లాగా ప్రకటించడం జరిగిందని, ప్రతీ గ్రామాల్లోని ప్రతీ ఇంటిలో మరుగు దొడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందని కలక్టర్ తెలిపారు. గ్రామంలో నిర్మించుకున్న ప్రతీ మరుగుదొడ్డిని ఉపయోగించుకునేలా ఓడిఎఫ్ ప్లస్ కార్యక్రమం ద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వఛ్ఛ స్వరాజ్ అభియాన్‌లో భాగంగా బుధవారం నుండి ప్రతీ గ్రామ పంచాయతీలోను ర్యాలీలు నిర్వహించి, ఆయా గ్రామాలలోని మరుగుదొడ్లు ఉపయోగించుకోవడానికి డోర్- టు-డోర్ క్యాంపైన్ నిర్వహించాలని, అలాగే మండలంలోని ప్రతీ తహసీల్దార్, మండల స్థాయి అధికారులు, మహిళా సంఘాలు, ఉద్యోగులు, స్వఛ్ఛంద సంస్థలు, ప్రతీ ఒక్కరూ ఉదయాన్నే ప్రజలు బహిరంగ మల విసర్జన చేయకుండా చూడాలని అలాగే రాత్రి సమయాలలో ఆరు బయట మల విసర్జన చేయకుండా వారిని చైతన్యవంతులు చేసి, మరుగుదొడ్లు ఉపయోగించుకునేలా చూడాలని కలక్టర్ ఆదేశించారు. ఈ మేరకు అవసరమైన ప్రచారాన్ని చేపట్టాలని కళాజాతాలు, గోడల పై సూచనలు, ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం చేపట్టాలని డిఆర్‌డిఏ ప్రోజెక్ట్ అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇని ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ సమీక్షలో భాగంగా రైతులను చైతన్యపర్చి పాలు, గుడ్లు, మాంస ఉత్పత్తులను పెంపొందించడం ద్వారా ప్రతీవారం సమీక్ష చేసి, లక్ష్యాలను నిర్ధేశించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని పాడిపశువుల అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్న వెటర్నరీ విద్యార్థుల ద్వారా పశువులకు వ్యాక్సిన్ ఇతర పాల ఉత్పత్తి పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రోజెక్ట్ అధికారిని కలక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి కెఎస్‌వి ప్రసాద్, మైక్రోఇరిగేషన్ పిడి ఎస్.రామ్మోహన్, ఉద్యానవన శాఖ ఏడి గోపీ కుమార్, మత్స్య శాఖ జేడి జయరావు, సెరీ కల్చర్ జేడి బి.రామరాజు, పశుసంవర్ధక శాఖ జేడి కె.శివాజి,డిఆర్‌డిఏ పిడి ఎస్.మల్లిబాబు,ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎం.రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )